


# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 24 మే 2024






# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం







శుక్రవారం, 24 మే 2024

## 21 మంది ఎమ్మెల్యే అభ్యర్థులు గెలవాలని రాజశ్యామల యాగం

శతఘ్ని న్యూస్: ధర్మవరం, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి విజయం సాధించాలని తెలుగుదేశం-బిజెపి పార్టీల కూటమి ఎమ్మెల్యే అభ్యర్థులు గెలవాలని మరి ముఖ్యంగా జనసేన పార్టీ నుండి పోటీ చేసిన 21 మంది ఎమ్మెల్యే అభ్యర్థులు, పవన్ కళ్యాణ్ అత్యధిక మెజారిటీతో గెలవాలని రాజ్యాధికారం రావాలని రాష్ట్ర ప్రజలు, ధర్మవరం నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో మరియు పాడి పంటలు పండి సుభిక్షంగా ఉండాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు 5 రోజులు శ్రీ రాజశ్యామల యాగం, శ్రీ శతచండీ హోమం, శ్రీ సుదర్శన హోమం, గణపతి హోమం చేయించి ఆఖరి రోజు పూర్ణఫల, పూర్ణాహుతి కార్యక్రమం చేయించడం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## బుద్ధ పౌర్ణమి వేడుకలలో పాల్గొన్న ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



శతఘ్ని న్యూస్: కూకట్ పల్లి, శ్రీ కాళికాదేవి ఆలయం, బాలానగర్, శోభన కాలనీ, రోడ్ నెం.2 వద్ద బుద్ధ పౌర్ణమి సందర్భంగా కాపు సేవా సమితి అధ్యక్షులు దొండపాటి సూర్యనారాయణ ఆహ్వానం మేరకు అన్నదాన కార్యక్రమములో కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొనడం జరిగింది. జనసేన నాయకులు, భోగాది వెంకటేశ్వరరావు, కొల్లా శంకర్, కలిగినిడి ప్రసాద్, అడబాల షణ్ముఖ్, మారుతి, పులగం సుబ్బు మరియు సేవా సమితి సభ్యులు పి.ఎన్.రావు, జే.ఎన్.రావు,డి. వీరాంజనేయులు, పవన్, సురేష్, కిరణ్ కుమార్, స్వామి నాయుడు, రాంబాబు, దేవచంద్రరావు, శ్రీను, శివ, శ్రీకాంత్ తదితరులు.





## రాష్ట్ర మత్స్యకార నాయకులు కంబాల దాసుని పరామర్శించిన డాక్టర్ పిల్లా శ్రీధర్

శతఘ్ని న్యూస్: పిఠాపురం, డాక్టర్ పిల్లా శ్రీధర్ కి ఎంతో ఆప్తులు మరియు సన్నిహితులైనటువంటి పిఠాపురం నియోజకవర్గం ఉప్పాడ కొత్తపల్లి మండలం కోనపాపేట గ్రామానికి చెందినటువంటి మన జనసేన పార్టీ రాష్ట్ర మత్స్యకార నాయకులు బీసీల్లో పెద్దన్న పాత్ర పోషిస్తున్నటువంటి కంబాల దాసు పెరాలసిస్ స్ట్రోక్ కారణంగా కాకినాడ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నటువంటి కంబాల దాసుని పిఠాపురం నియోజకవర్గం జనసేన నాయకులు శ్రీ విష్ణు హాస్పిటల్ అధినేత డాక్టర్ పిల్లా శ్రీధర్ పరామర్శించడం జరిగింది. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకు సంబంధిత వైద్యులచే సంప్రదింపులు జరిపి ఆయన ఆరోగ్య పరిస్థితిని క్షుణ్ణంగా అడిగి తెలుసుకుని త్వరగా కోలుకొనుటకు ఆరోగ్యపరమైన సలహాలను సూచనలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ సర్పంచ్ సత్యనందరావు, ఇంటి వీరబాబు, గొల్లపల్లి శివ, బొజ్జ గోపికృష్ణ పిల్లా శివశంకర్ మరియు జనసైనికులు పాల్గొనడం జరిగింది.





## అట్టహాసంగా ప్రారంభమైన రాజశ్యామల యాగం



శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం, జనసేన-తెలుగుదేశం-బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ కోరుకొండ మండలం గాదరాడ గ్రామంలో నిర్మించిన ఓం శివశక్తి పీఠం దేవాలయాల సమూహంలో తమిళనాడుకు చెందిన 30 మంది వేద పండితులతో లక్ష్మీ గణపతి నవగ్రహ శత్రు సంహార రుద్ర సహిత మహా చండీయాగం, అష్టలక్ష్మి మహా మృత్యుంజయ భైరవ సహిత రాజశ్యామల యాగం మన్యసుక్త ఆంజనేయ, ధన్వంతరి ఆరోగ్య పాశుపతి సహిత మహా సుదర్శన యాగం అట్టహాసంగా ప్రారంభించడం జరిగింది.




శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
శుక్రవారం, 24 మే 2024




## శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న యల్లటూరు శ్రీనివాస రాజు



శతఘ్ని న్యూస్: ఉమ్మడి కడప జిల్లా, రాజంపేట నియోజకవర్గం, ఊటుకూరు పంచాయతి భువనగిరి పల్లె శ్రీ లక్ష్మి నరసింహస్వామి బ్రహోత్సవాలలో భాగంగా మూడవ రోజు మొలకల పౌర్ణమి గరుడసేవ సందర్భంగా గ్రామస్థుల ఆహ్వానం మేరకు జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు ఎన్నికల సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాస రాజు ప్రత్యేక పూజాకార్యక్రమంలో పాల్గొన్నారు. యల్లటూరు శ్రీనివాస రాజుని సాదరంగా స్వాగతించి సన్మానించి ప్రసాదాలు సమర్పించిన ఆలయ ధర్మకర్తలు పూల హరిప్రసాద్, మన్నేరు లక్ష్మి నరసయ్య, కావేరిగారి వెంకట రమణ మరియు గ్రామస్థులు. ఈ కార్యక్రమంలో భువనగిరి పల్లె జనసేన నాయకులు కోలాటం హరికృష్ణ, కొండా హరిశంకర్, పూల మురళి, బండ్ల నాగరాజు, మన్నేరు వెంకటసుబ్బయ్య, మలిశెట్టి నరసింహ, అరిగెల నాగరాజు, ఏనుగుల మల్లిఖార్జున, కొరివి బ్రహ్మయ్య, కంబాయిగారి బాలు, కోలాటం నరసింహ, కంబాయిగారి హరీష్, కాసారపు నరేష్, కొరివి చంద్ర, నల్లంశెట్టి రఘుపతి, నల్లంశెట్టి కిట్టయ్య, పొట్టేటి శ్రీను, మల్లెం సుబ్బయ్య, ఏనుగుల యస్వంత్, మన్నేరు నాగ నరసింహులు, మన్నేరు నరసయ్య, ఏనుగుల సాయి, శివయ్య, స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ సమ్మెట శివ ప్రసాద్, పివిఆర్ కుమార్, జనసేన పార్టీ ఉమ్మడి కడప జిల్లా ప్రొగ్రామ్ కమిటి కార్యదర్శి గురివిగారి వాసు, పత్తి నారాయణ, శెట్టెం రవి, నారదాసు రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.



## పులివర్తి నానిని పరామర్శించిన కిరణ్ రాయల్



శతఘ్ని న్యూస్: చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిని గురువారం తన నివాసం నందు కలసి ఆయన యోగక్షేమాలు గురించి అడిగి తెలుసుకుని, జరిగిన సంఘటనలపై ఆరా తీసి మా మద్దతు ఎప్పుడు మీకు ఉంటుందని, వైసిపి ఆటలిక సాగవని, రానున్నది మన కూటమి ప్రభుత్వమేనని భరోసానిచ్చిన తిరుపతి జనసేన ఇంచార్జ్ కిరణ్ రాయల్. ఈ క్రమంలో రాజారెడ్డి భాను ప్రకాష్ లు పాల్గొన్నారు.

## జనసేన కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన కొఠారు ఆదిశేషు





శతఘ్ని న్యూస్: దెందులూరు నియోజకవర్గం, బాబూఖాన్ గూడెం జనసేన కార్యకర్త పెచ్చేటి నాగభూషణం ఇటీవల గుండెపోటుతో మరణించారు, వారి కుటుంబాన్ని పరామర్శించిన దెందులూరు నియోజకవర్గ జనసేన నాయకులు కొఠారు ఆదిశేషు, వారు ఎన్నికల ప్రచారంలో మనతో చాలా చురుకుగా పాల్గొని ఎన్నికల అనంతరం ఇలా హఠాత్తుగా మనకు దూరం కావడం పార్టీకి తీరని లోటని వ్యక్తం చేసారు. నాగభూషణం కుటుంబానికి కొఠారు ఆదిశేషు జనసేన పార్టీ తరుపున 10,000₹ ఆర్థిక సహాయం స్థానిక జనసైనికుల చేతుల మీదగా వారికి అందచేసారు. జనసేన పార్టీకి తన విశేష సేవలు అందించిన నాగభూషణం కుటుంబానికి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని, ఏ సమస్య ఉన్నా జనసైనికుల దృష్టికి తీసుకురావాలని వారిని కోరారు.

## ఆరోగ్యశ్రీ బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి: రాయపూడి



శతఘ్ని న్యూస్: కృష్ణాజిల్లా అవనిగడ్డ నియోజకవర్గం, జనసేన పార్టీ కృష్ణ జిల్లా అధికార ప్రతినిధి రాయిపూడి వేణుగోపాలరావు మాట్లాడుతూ ప్రస్తుతం నిరుపేదలకు సంజీవినిలా ఉపయోగపడుతున్న ఆరోగ్యశ్రీ విషయంలో ప్రభుత్వం,వారికి చెల్లించాల్సిన బకాయిలు చెల్లించకుండా ఉండటం చాలా బాధాకరమైన విషయం. 2023– 24 సంవత్సరానికి సుమారు 1500 కోట్ల రూపాయలు బకాయిలు ఉంటే, ఇప్పటివరకు అంటే ప్రభుత్వాధికారులు చెబుతున్న లెక్క ప్రకారం 350 కోట్ల రూపాయలు చెల్లించామని చెప్పటం చాలా బాధాకరం. రాత్రి వరకు వివిధ హాస్పిటల్స్ సంఘాల వారితో సంప్రదింపులు జరుపగా చర్చలు విఫలం అవ్వటం, అదేవిధంగా నిన్నటి నుండి ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయటం చాలా బాధాకరం.ప్రస్తుతం హాస్పిటల్స్ వారు మాకు నిర్వహణ ఖర్చులు ఎక్కువవుతున్నాయి, మేం పెట్టుబడులు పెట్టలేకపోతున్నాం, కనీసం మాకు చెల్లించాల్సిన బకాయిలో 800 కోట్లు చెల్లించాలని అడిగినప్పటికీ, ప్రభుత్వం చెల్లించకపోవడం చాలా బాధాకరం. ఎందుకంటే ఇవాళ నిరుపేద కుటుంబాల వారు వైద్యానికి డబ్బులు ఖర్చు పెట్టలేక అనేక రకాలైన ఇబ్బందులకు పడుతున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో యాక్సిడెంట్లు, గుండె జబ్బులు, మూత్రపిండాల వ్యాధులు వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ప్రభుత్వం ఇప్పటికే మేము ఆరోగ్యశ్రీ కింద ప్రతి కుటుంబానికి 25 లక్షల రూపాయలు ఖర్చులు భరిస్తామని గొప్పలు చెప్పిన ఈ వైయస్సార్ ప్రభుత్వం, బిల్లులు చెల్లించే విషయంలో నిర్లక్ష్యం చేయటం చాలా బాధాకరం. ఎందుకంటే నేటి సమాజంలో వైద్యం ఎంతో ఖర్చుతో కూడుకున్నది. నిరుపేదలు ఖర్చు పెట్టలేని పరిస్థితుల్లో ఈ ఆరోగ్యశ్రీ మీద ఆధారపడి అనేకమంది నిరుపేద కుటుంబాల వారు ఆధారపడి బతుకుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అత్యవసర విభాగమైన వైద్య సేవలకు ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడం వల్ల ఎంతో మంది నిరుపేదల ప్రాణాలు గాలిలో కలిసిపోయే పరిస్థితులు ఉన్నాయి. వైద్యము విషయంలో ఎంతో గొప్పలు చెప్పుకున్నా జగన్మోహన్ రెడ్డి ఈ రోజున బిల్లులు చెల్లించే విషయంలో పెదవి ఇప్ప కపోవడం చాలా బాధాకరం. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి ఆరోగ్యశ్రీ కింద ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లించాలని జనసేన పార్టీ తరపున ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాము.తక్షణం స్పందించండి ఆరోగ్యశ్రీ బిల్లులు చెల్లించండి, నిరుపేద కుటుంబాల వారి ప్రాణాలను కాపాడండి అని అన్నారు.

